కర్నూలు । నంద్యాల
వార్త
8 ఆగస్టు, 2024 గురువారం పేజీలు 4

# దేశ ఆర్థికానికి విదేశీ మారకద్రవ్య నిలువల సమీకరణకు చేనేత వస్త్రాల తోడ్పాటు



**కర్నూలు విద్య, ఆగష్టు 7, ప్రభాతవార్త:** దేశ ఆర్థికానికి విదేశీ మారకద్రవ్య నిలువల సమీకరణకు చేనేత వస్త్రాల తోడ్పాటు తక్కువ పెట్టుబడితో ఎక్కువ మందికి ఉపాధి చూపగల ఈరంగం అధిక జనాభా నిరుద్యోగం వంటి సమస్యలను సమాజం నుంచి దూరం చేసేందుకు చేనేత కార్మికులకు ఎంతో అవసరం అవుతుందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర తెలిపారు. బుధవారం నగరంలోని ఎర్రబురుజులో రుక్మిణి చనేత వస్త్రాల కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత వస్త్రాలను పరిశీలించారు. అనంతరం నగరూరును ఘనంగా శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం ద్వారా ఈ పరిశ్రమ అభివృద్ధికి కృషిచేస్తుందన్నారు. చిన్న, పెద్ద క్లస్టర్ల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రత్యేక మౌలిక వసతుల ప్రాజెక్టులు, మార్కెంటింగ్ సాయం, ముద్ర యోజన ద్వారా కేంద్రం సహకారం అందిస్తుందన్నారు. చేనేత ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి కేంద్రం వివిధ సంస్థల ద్వారా ప్రోత్సహిస్తుందన్నారు. వివిధ దేశాల్లో చేనేత వస్త్రాల అమ్మకాలకు సంబంధించి చర్యలు తీసుకుంటుందన్నారు. చేనేత పరిశ్రమలకు అవసరమైన నిపుణులను తయారుచేయడానికి ఆరు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో పెద్ద కోట్ల హరి కృష్ణ, శ్రావణ్, శ్రీరాములు యాదవ్, శివయ్య శెట్టి, శ్రీనివాసులు, శివ, గోపాల్‌లు పాల్గొన్నారు.

# ఆ..నమ్మకమే.. : మాండ్ర

## : తెదేపా తీర్థం పుచ్చుకున్న వైసీపీ కౌన్సిలర్లు

**నందికొట్కూరుటౌన్, అగస్టు 7, ప్రభాతవార్త :** తెదేపాతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, అ నమ్మకంతోనే మున్సిపల్ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలో చేరారని, ఈ చేరికలకు పునాది అభివృద్ధి బాటనే అని నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని అల్లూరు గ్రామంలో మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్యల సమక్షంలో నందికొట్కూరు మున్సిపల్ కౌన్సిలర్లు మండడి శ్రీవాణి, షేక్ కరిస్మా, గుర్రాల లక్ష్మిదేవి, షేక్ రేస్మా, బోయ జయమ్మ, విజయమ్మ, ప్రాతకోట శాంతకుమారి, కృష్ణవేణి, ధర్మారెడ్డి, చిన్నరాజు, దేశెట్టి సుమలతతో పాటు పలువురు వైసీపీ పార్టీని వీడి బుధవారం తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్యలు మాట్లాడుతూ ఇపుడు ప్రజలే కాదు, అధికారులు, నాయకులు అందరూ అభివృద్ధి కావాలని అకాంక్షిస్తున్నారని, అది సాధ్యం కావాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందనే ఒక మంచి అభిప్రాయంతో కొందరు ప్రజాప్రతినిధులు మంచి నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా నందికొట్కూరు పట్టణం గత ఐదు సంవత్సరాలలో ఎలాంటి అభివృద్ధి సాధించలేదనేది తెలుగుదేశం పార్టీకే కాదు, స్థానిక ప్రజలకు, కౌన్సిలర్లకు కూడా తెలుసునని, ఇది జగమెరిగిన సత్యమన్నారు. గతంలో ఇదే నందికొట్కూరు మున్సిపాలిటీలో తీవ్ర సమస్య ఎదుర్కొంటున్న పట్టణ ప్రజలకు తాగునీటి దాహార్తిని తీర్చేందుకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్ధేశంతో రూ.110కోట్లతో మిడుతూరు మండలం అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి పట్టణానికి నీటి సరఫరా పనులు చేపట్టామన్నారు. ఇక కేవలం నీటి సరఫరా పైపులను ఏర్పాటు చేస్తే పనులు పూర్తి అయ్యే సమయంలో వైకాపా ప్రభుత్వం ఈ పథకం పట్ల నిర్లక్ష్యం వహించడంతో అ పని తాత్కాలికంగా నిలిచిపోయిందన్నారు. ఇపుడు తొందరలో పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికై పనులు పూర్తి చేస్తామన్నారు. పట్టణంలో ప్రతి వీధి అభివృద్ధి చెందేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, కొన్ని పనులు సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లామని, సీఎం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారన్నారు. త్వరలో సీసీ రోడ్లతో పాటు మరికొన్ని పనులు ప్రారంభం కాబోతున్నాయన్నారు. వీటికి నిధుల మంజూరుకు ఎలాంటి ఇబ్బంది లేదని సీఎం హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా నందికొట్కూరు పట్టణంలో ప్రధాన రహదారిలో రోడ్డు విస్తరణ జరిగిందేగానీ రహదారి మధ్యలో డివైడర్‌లను ఏర్పాటు చేయలేదని, వెంటనే అ పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మహిళా నాయకురాలు మాండ్ర ఉమాదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, కౌన్సిలర్లు జాకీర్‌బాష, భాస్కరరెడ్డి, తెదేపా నాయకులు లాయర్ జాకీర్‌బాష, మాండ్ర సురేంద్రనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# విద్యా సంస్థల్లో ఎన్నికల.. వే'ఢీ'..!

## - స్కూల్ కమిటీ ఎన్నికల సందడి.. - నేడు ఎస్ఎంసీ చైర్మన్‌ల ఎన్నికలు..

**కోసిగి, ఆగస్టు 7, ప్రభాతవార్త**

పాఠశాలలను బలోపేతం చేసి వాటి అభివృద్ధికి పాటు పడేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ధేశించిన పాఠశాల యాజమాన్య కమిటీలకు సంబందించి ఎని న్నకలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ విద్యా సంస్థలల్లో ఎని న్నకల వేడి మొదలైంది.. గురువారం జిల్లావ్యాప్తంగా నిర్వహించే ఈ పాఠశాల యాజమాన్య చైర్మన్ ఎన్నికలకు సంబందించి పాఠశాలల్లో సందడి నెలకుంది.. ఇందులోభాగంగా ఈ నెల 8వ తేది అనగా గురువారం పాఠశాలల్లో ఎని న్నకలు జరుగుతున్నాయి..పాఠశాలల విద్యాకమిటీ ఎన్నికల నిర్వహణకు ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వ అధికారులు శిక్షణ ఇచ్చారు.. తల్లిదండ్రులతోసమావేశాలు నిర్వహించి ఎన్నికల నిర్వహణపై సమాచారం అందించారు.. వైసీపీ పాలనలో ఈ ఎని న్నకలు రాజకీయ కక్షతో ఏకపక్షంగా సాగినట్లు ఆరోపణలు వినిపించగా కనీసం 90 శాతం ఎక్కడా పోటీలు పడిన దాఖలాలు కనిపించలేదు.. కానీ ఈసారి మాత్రం అలాంటి పరిస్థితులు లేకుండా పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమానికి సేవా భావంతో కృషి చేసే వారికిప్రాధాన్యత ఇచ్చేలా అధికారులు మార్గదర్శకాలు రూపొందించారు..

**తల్లిదండ్రులే ఓటర్లు:**

యాజమాన్య కమిటీల ఎని న్నకల్లో ఆయా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులే ఓటర్లుగా ఉంటారు.. వారికేఅధికారులు ఓటు హక్కు కల్పిస్తారు.. వీరిక సంబందించి జాబితాలను ఆయా పాఠశాలల నుంచి జిల్లా కేంద్రంలోని విద్యాకార్యాలయానికి చేరవేశారు.. జాబితాలపై ఎలాంటి అభ్యంతరాలున్నా పాఠశాలల ఉపాధ్యాయులకు తెలియజేయాల్సి ఉంటుంది.

ఈనెల 8వ తేది అనగా గురువారం ఎన్నికల నిర్వహణకు అధికారులు చర్యలు తీసుకున్నారు.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నికలు నిర్వహిస్తారు.. ఎన్నికైన సభ్యుల నుంచి చైర్మన్, వైస్ చైర్మన్‌లను తిరిగి ఎన్నుకోవడం జరుగుతుంది.. 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదివే పిల్లల తల్లిదండ్రులే ఈ ఎని న్నకల్లో పాల్గొనాల్సి ఉంటుంది.. ఒక్కొ తరగతి నుంచి ముగ్గురు సభ్యులను ఎన్నుకునే అవకాశం ఉంటుంది. ఈ కమిటీలో మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ,సామాజిక వర్గాల వారికి ప్రాధాన్యత ఉంటుంది.. ఎక్స్‌అఫిషియో సభ్యులుగా ప్రధానోపాధ్యాయులు వ్యవహరిస్తారు..



**ఎని న్నకల నిర్వహణపై అధికారుల దృష్టి:**

పాఠశాలల యాజమాన్య కమిటీల ఎన్నికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా విద్యా, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు సమస్యాత్మకంగా ఉన్న పాఠశాలల వివరాలను సేకరించి గుర్తించారు.. చాలా వరకు ఏకగ్రీవమయ్యే అవకాశాలు ఉందని విద్యాశాఖ అధికారులు అంటున్నారు.. ఈ సారి ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించేలా చూడాలని ఆదేశాలు జరీ చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్యామేల్ తెలిపారు..

# హత్యారాజకీయాలను ప్రోత్సహిస్తున్నారనడం.. దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది

## - టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి



**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 7, ప్రభాతవార్త:**

అధికారంలో ఉన్ననిరోజులు హత్యారాజకీయాలను ప్రోత్సహించిన జగన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తప్పుడు ప్రచారం చేసు హత్యారాజకీయాలను ప్రోత్సహిస్తున్నారనడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని కర్నూలు జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షుడు పి తిక్కారెడ్డి పేర్కొన్నారు. జగన్‌రెడ్డి పాలనలో హత్యలు, అరాచకాలు, అవినీతి, అక్రమాలు, దురాక్రమణలు, భూ దందాలతో పాలన చేసిన జగన్‌రెడ్డిని సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టి తరిమికొట్టారని అయినా జగన్‌మోహన్‌రెడ్డికి జ్ఞానోదయం కాలేదన్నారు. చీటికి మాటికి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని నోటికి ఏదివస్తే అది మాట్లాడుతున్నారని విమర్శించారు. అధికార మధంతో సాగించిన నరమేదం కారణంగా నీకు ప్రాణభయం నెలకొందని అనునిత్యం శవరాజకీయాలు చేసిన నీకు ఇప్పటీ రాష్ట్రంలో జడ్ ప్లస్ భద్రతలో ఉన్నావు. ఇంకా భద్రత పెంచాలని కోర్టును ఆశ్రయించడం ప్రజానాయకుని లక్షణం కాదని ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు, మంత్రి హోదాలో లోకేష్ ప్రజాదర్బార్ నిర్వహిస్తు ప్రజలకు చేరువలో ఉంటే జీర్ణించుకోలేక రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యలను సృష్టించేందుకు నీవు కుట్రచేస్తు భద్రత పెంచాలనడం సిగ్గుచేటన్నారు. గవర్నర్ లాంటి కీలకమైన పదవిలో ఉన్న వారిపై కూడ నిందలు వేస్తున్నావంటే ఎంత దిగజారి ప్రవర్తిస్తున్నావో ప్రతే్యకంగా చెప్పనక్కరలేద న్నారు. ఇకనైనా చంద్రబాబు నాయుడపై చౌకబారు మాటలు మానుకోవాలని జగన్‌రెడ్డికి హితువు పలికారు.

# క్రాస్ రెగ్యులేటర్ నుంచి 25 వేల క్యూసెక్కుల నీటి విడుదల

పాములపాడు, ఆగష్టు 7, ప్రభాతవార్త: బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి 25 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలుగు గంగ ఎఈ దేవేంద్ర బుధవారం తెలిపారు. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుంచి శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వ ద్వారా బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వద్దకు 25 వేల క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుంది. అక్కడి నుండి జిఎన్ఎస్ఎస్ కాల్వకు 8 వేల క్యూసెక్కులు, తెలుగుగంగ ఉప కాల్వకు 16 వేల క్యూసెక్కులు, కెసిసి ఎస్కేప్ చానల్‌కు 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన వివరించారు.



# గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చూడండి..

## - మండలంలో కబ్జాకు గురైన భూములపై కమిటీ వేస్తాం
## - పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి





**గడివేముల, ఆగస్టు07, ప్రభాతవార్త;**

మండలంలోని అన్ని గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి కోరారు. బుధవారం నాడు మండలకేంద్రమైన గడివేములలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. మండలస్థాయి అధికారులు గతంలో చేసిన పనుల నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. గతంలో మండలంలోని కొన్ని గ్రామాలకు ఆర్డబ్ల్యూఎస్ నుంచి రూ.36 లక్షలు మంజూరయ్యాయని, నాసిరకం పనులు చేయడం వల్ల ఉపయోగం లేకుంఠ పోయిందన్నారు. వర్షాకాలం వల్ల డ్రెయినేజీల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి ఎప్పటికప్పుడు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఎంపీడీఓ, ఈఓపీఆంరడీ, పంచాయతీ కార్యదర్శులు గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాల్లో ఎప్పటికప్పుడు డ్రెయినేజీ నీటి ట్యాంకులను శుభ్రపరిచేవిధంగా చూడాలన్నారు. డయేరియా సమసయ కూడా ఎక్కువ ఉందని, కావునా అప్రమత్తంగా ఉండాలన్నారు. గత ప్రభుత్వం సర్పంచ్ నిధులన్నింటినీ లాగేసుకుందని, గతంలో కొన్నిచోట్ల కొంతమంది సర్పంచులు నిధులు లేక గ్రామంలో భిక్షాటన చేసి నిధులు సమకూర్చుకొని అభివృద్ధి పనులు చేశరని గుర్తు చేశారు. రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు సర్పంచుల నిధులు సర్పంచేలకే కేటాయిస్తారని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అంతేగాకుండా సర్పంచులకు నిధులు మంజూరు చేయలేని స్థితిలో గత వైసీపీ ఏరభుత్వం ఉందన్నారు. మంలంలో ఉన్న ప్రతి గ్రామంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్లు, డ్రెయినేజీ, వీధిలైట్లు, తాగునీటి సమస్యలను పరిష్కరించాలన్నారు. నిలిచిపోయిన పనులను, ప్రస్తుతం ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలో పనులు పూర్తి చేసి పాలనను కొనసాగిస్తామన్నారు. పెన్షన్లఉ ప్రతి ఇంటికి వెళ్లి స్వయంగా లబ్ధిదారుల చేతికి అందించేలా సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. అదేవిధంగా మండలంలో అన్యాక్రాంతం అయిన భూములను సీనియర్ ఐఏఎస్ అధికారులతో ఒక కమిటీ వేయడం జరుగుతుందని, కబ్జాకు గురైన భూములగురించి కమిటీకి రిప్రజెంటేషన్ ఇవ్వవచ్చని, దానిపై సమగ్ర విచారణ చేసి కబ్జా భూములను గుర్తించి బాధితులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. గని చెరువుకు తూము ఏర్పాటు చేస్తే 300 ఎకరాలకు సాగునీరు అందుతుందని గతంలో ఇరిగేషన్ వారికి తెలియజేసినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అధికారులు మండల సర్వసభ్య సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. హాజరుకాని అధికారులకు నోటీసులు ఇవ్వాలని ఎంపీడీఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివరామ్‌రెడ్డి, ఇన్‌చార్జి తహసీల్దార్ గురునాథం, ఎంపీపీ నాగమద్దమ్మ, జెడ్పీటీసీ ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, అన్నిశాఖల అధికారులు, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో కోడుమూరు ఎంఎల్ఏ



**మంత్రాలయం, ఆగస్టు 7, ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కోడుమూరు ఎంఎల్ఏ బొగ్గుల దస్తగిరి మంగళవారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట ఎస్ఐ గోపినాథ్, బిందుస్వామి తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్‌పై విడియో కాన్ఫరెన్స్

**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 7, ప్రభాతవార్త:**

స్వచ్ఛ బారత్, స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా మాన్యువల్ స్కావెంజర్ ఉపాధి నిషేదం మరియు వారి పునరావాసానికి సంబంధించి కేంద్ర సామాజిక న్యాయ సాధికారత శాఖ అధికారులు విడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో కర్నూలు నుండి నగర పాలక సంస్థ కార్యాలయంలో నగర పాలక సంస్థ కమిషనరు పి వి రామలింగేశ్వర్, జడ్పీ సిఈఓ నారసరెడ్డిలు పాల్గొన్నారు. అంతకు ముందు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ అధికారులతో సిబిజి ప్లాంట్స్ (చెత్త నుండి బయో గ్యాస్) ఏర్పాటుకు సంబంధించిన టెలికాన్ఫరెన్స్‌లో కమిషనరు పాల్గొన్నారు. ఆరోగ్యధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, శానిటేషన్ సూపర్‌వైజర్ ,సెక్రటరీ నాగరాజు, డిసిసి సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల వలయంలో కూరుకుపోయిన వైఎస్సార్‌నగర్

## - గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో వైఎస్సార్‌నగర్ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
## - టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల, ఆగష్టు 7, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల టౌన్ 38 వార్డు వైఎస్సార్ నగర్ కాలనీ ఏర్పడి 20 సంవత్సరాలైన కనీస డ్రైనేజీ వ్యవస్థ రోడ్డు కాలువల నిర్మాణం లేక మురికినీరు ఇండ్లలోకి ప్రవహిస్తుండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. ఈసందర్భంగా వార్డుల పర్యటనలో భాగంగా 38వ వార్డు వైఎస్సార్‌నగర్‌కు వచ్చిన ఎన్ఎండి ఫిరోజ్ వార్డు ప్రజలు, టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ " మన ఊరు మనబాధ్యత" అను నినాదంతో 38వ వార్డు నందు ప్రజలను నేరుగా కలిసివారి సమస్యలు తెలుసుకునేందుకు వార్డు పర్యటన నిర్వహించడం జరిగిందన్నారు. 20 ఏళ్ళ నుండి నంద్యాలల్లో శిల్పా కుటుంబం అధికారంలో ఉంటూ ఈప్రాంతాన్నినిర్లక్ష్యం చేసి అర్బన్ స్లమ్ ఏరియా మార్చేసిందని డ్రైనేజి వ్యవస్థ పూర్తిగా విఫలం కావడంలో వార్డు ప్రజలు నరకయాతను అనుభవిస్తున్నారని పేదలకు అందాల్సిన ఇళ్ళపట్టాలను శిల్పా కుటుంబం తన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, సెక్యూరిటి గార్డులకు, ఇంట్లో పనిచేసేవారికి కేటాయించి ప్రజల నోట్లో మట్టికొట్టారన్నారు. ఎన్ఎండి ఫిరోజు వార్డు మొత్తం కలియతిరిగి బురదనీటిలో దిగి ప్రతి ఇంటి గడపకు వెళ్లి వారి సమస్యలు నేరుగా చూసి చలించిపోయారు. ఎక్కడ చూసిన మురుగునీరు. కంపచెట్లు, రోడ్లు లేక వీధిదీపాలు లేక విససర్పాలు, పాములు తిరుగుతున్నాయని ప్రజలు ఫిరోజ్‌కు తెలిపారు. ఎళ్ళ తరబడి అక్కడ నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరిస్తామని ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. రోడ్ల నిర్మాణం, డ్రైనేజి నిర్మాణం కోసం మంత్రి ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తెచ్చి త్వరలో నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామి ఇచ్చారు. ఎన్ఎండి ఫిరోజ్ ఎన్నికల అనంతరం వారి తండ్రి ఎన్ఎండి ఫరూక్ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన తరువాత ప్రజల్లో తిరుగుతూ వర్షం పడుతున్నా అగకుండా బురదలో సైతం దిగి ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానని హామి ఇవ్వడంతో 20 ఏళ్ళ సమస్యలు పరిష్కారం అవ్వబోతున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో దేరెడ్డి శివనాగిరెడ్డి, తాటికొండ బుగ్గరాముడు, ప్రసాద్‌రెడ్డి, అనిల్‌కుమార్ సింగ్, గౌస్, సౌభాగ్యవతి, అన్సర్, రాఘవేంద్ర, కోటీశ్వరుడు, పబ్బతి శివకుమార్, తాటికొండ మహేష్, అరుణాచలం ప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్ నాగార్జున, కౌన్సిలర్ జైనాబి, గుల్లి, ఖలీల్, షబ్బీర్, పబ్బతి రాము, పబ్బతి రాజు, మల్లెపోగు సురేష్, ఆశోక్, లక్ష్మణ్ నాయక్, బాలునాయక్, దేవదాసు, వడ్డె నాగేంద్ర, బద్రినాయక్, శంకర్‌నాయక్, సుబ్బయ్య, మున్సిపాలిటి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సహకారంతో వెల్దుర్తిని అభివృద్ధి చేస్తాం - మాజీ ఎంపిపి

**- తెదేపా ప్రభుత్వాన్ని,పత్తికొండ ఎమ్మెల్యేను అప్రతిష్టపాలు చేసేందుకు వైకాపా పన్నాగం పన్నుతుంది...**

**- వైకాపా సర్పంచ్,తెదేపా ఉపసర్పంచ్ కో-ఆర్డినేషన్‌తో ప్రజల సమస్యలు పరిష్కరించాలి...**

**వెల్దుర్తి,ఆగస్టు7,ప్రభాతవార్త**

పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సహకారంతో వెల్దుర్తి గ్రామపంచాయతీని అభివృద్ధి చేస్తామని మాజీ ఎంపిపి,తెదేపా సీనియర్ నాయకులు యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ అన్నారు.స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయానికి బుధవారం ఆయన ఉపసర్పంచ్ శ్వేతనాగేంద్ర,మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్,నాయకంటి గిడ్డయ్య నాయకులతో కలిసి చేరుకున్నారు.అక్కడ విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ రామాంజనేయులతో సమావేశమై గ్రామంలో నెలకొన్న సమస్యలను వైకాపా సర్పంచ్, ఉపసర్పంచ్ శ్వేతనాగేంద్ర(తెదేపా)తో కో-ఆర్డినేషన్ చేసి పరిష్కరించాలని కోరారు.అనంతరం మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ పాత్రికేయులతో మాట్లాడుతూ తాము గత వైకాపా ప్రభుత్వంలో



గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చిన దాఖలాలు లేవని,నేడు వైకాపా నాయకులు ప్రభుత్వం మారిన ఇంకా కార్యాలయానికి వచ్చి కూర్చుంటున్నారన్నారు.గ్రామంలో త్రాగునీటి సమస్య,డ్రైనేజీ సమస్య ప్రజలను వెంటాడుతుంద న్నారు. మురికినీరు ఎక్కడపడితే అక్కడ ప్రవహించి దోమలు ప్రబలి వైరల్ జ్వరాల బారిన పడి ప్రజలు నేడు ప్రభుత్వ వైద్యశాలలకు వైద్యసేవలకై వెళ్తున్నారన్నారు.వీధి లైట్లు కొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం వరకు వెలగడం,మరికొన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు వెలగడం లేదన్నారు.ఇవన్నీ చూస్తుంటే తెదేపా ప్రభుత్వాన్ని,పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబును అప్రతిష్టపాలు చేసేందుకు వైకాపా పన్నాగం పన్నుతుందని విమర్శించారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో కాంట్రాక్ట్ పద్ధతిని విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని నిష్కారణంగా తొలగించారని వారందరు ఎమ్మెల్యేను కలిసి వేడుకున్నార న్నారు. ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు స్పందించి డిపిఓతో మాట్లాడి గతంలో తొలగించిన స్వీపర్లను, ఎలక్ట్రిషియన్,కంప్యూటర్ ఆపరేటర్, వాటర్‌మెన్ లను తిరిగి తీసుకుంటున్నామన్నారు.మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్ గౌడ్‌తో ఉపసర్పంచ్ శ్వేతనాగేంద్ర, మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్,నాయకంటి గిడ్డయ్య, హరి, మల్లికార్జున, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలను విజయవంతం చేద్దాం...



**ఆదోనిలీగల్, ఆగస్టు07, ప్రభాతవార్త;**

సెప్టెంబర్ 1, 2, 3వ తేదీల్లో విశాఖపట్నంలో జరుగుతున్న ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలను విజయవంతం చేయాలని ఆదోని ఏఐటీయూసీ జిల్లాధ్యక్షులు కె.అజయ్‌బాబు, జిల్లా సహాయ కార్యదర్శి ఓ.బి.నాగరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం వారు అందుకు సంబంధించిన గోడపత్రికలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్డఈయే తీసుకునన కార్మిక వ్యతిరేక నిర్ణయాలనే ఇప్పటికీ కొనసాగించే పద్ధతుల్లో ప్రధాని నరేంద్రమోదీ పరిపాలన కొనసాగిస్తూ కార్మికుల హక్కులను హరించే ప్రయత్నం కొనసాగిస్తున్నాడన్నారు. కార్మికులు ఎంతో కష్టపడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్పొరేట్ శక్తులకు అనుకూల పద్ధతుల్లో ప్రయివేట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ ఉన్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిస్ప్రైరరయివేటీకరించే పద్ధతులకు స్వస్థి పలకాలని, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వమే నడిపించి కార్మికులను ఆదుకోవాలన్నారు. కనీస వేతన చట్టాలను అమలు చేసి, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి హమాలీ కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శి బి.వెంకన్న, వై.టి.భీమేష , ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు సి.హుసేని, ఎస్.షేక్షావలి, నరసింహులు, సూరి ప్రకాష్, ముక్కన్న, లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సీఐ శ్రీరామ్‌ను కలిసిన బీసీ ఫెడరేషన్ నాయకులు



**ఆదోనిటౌన్, ఆగస్టు07, ప్రభాతవార్త;** ఆదోని డివిజనన్‌బీసీ ఫెడరేషన్ నాయకులు ఆదోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా వచ్చిన సీఐ శ్రీరామ్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరినాయుడు మాట్లాడుతూ ఆదోని వన్‌టౌన్‌కు నిజాయతీకి మారుపేరు, నిబద్ధత కలిగిన సీఐ శ్రీరామ్ రావడం సంతోషంగా ఉందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వన్టౌన్ లిమిట్స్‌లో ఉన్న ట్రాఫిక్ సమస్య, ఇతరత్రా సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని డివిజన్ గౌరవ సలహాదారులు ధణాపురం శేషన్న, తాలూకా గౌరవ సలహాదారులు రిటైర్డ్ బండారి రాజేశ్వరరావు, పట్టణ గౌరవ సలహాదారులు డాక్టంర యు.సోమశేఖర్, ఎం.వీరభద్ర, బి.మల్లేశ్వరప్ప, నల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి




**పాములపాడు, ఆగష్టు 7, ప్రభాతవార్తః**

ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసే పంటల్లో యాజమాన్య పద్ధతులు పాటించాలని ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయ అన్నారు. బుధవారం వెలుగోడు రైతు భరోసా కేంద్రం నందు కృషి విజ్ఞానకేంద్రం యాగంటిపల్లె వారి ఆధ్వర్యంలో ఆత్మకూరు డివిజన్ రైతు సేవా సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో నూతన సాంకేతికతలను రైతులకు త్వరగా అందించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలని సూచించారు. అనంతరం కృషి విజ్ఞానకేంద్రం సీనియర్ శాస్త్రవేత్త రమణయ్య మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వరి, మొక్కజొన్న, మినుము, సోయాచిక్కుడు పంటల్లో చేపట్టాల్సిన భూసారా అధారిత ఎరువుల వినియోగం, పోషకలోపాలపై చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. వ్యవసాయ సాంకేతికతను రైతులకు చేరవేయడంలో వారధులుగా పనిచేయాలని, రైతుకు ప్రధాన సమాచార కేంద్రాలుగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో శాస్త్రవేత్తలు బాలరాజు, సుధాకర్, డిఆర్సీ ఎడి సరళమ్మ, వెలుగోడు, ఆత్మకూరు, కొత్తపల్లి, పాములపాడు వ్యవసాయ అధికారులు పవన్ కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఫణీశ్వర్‌రెడ్డి, మహేష్, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## 9న క్విట్ కార్పోరేట్స్ నిరసనలు జయప్రదం చేయండి




**నందికొట్కూరు,ఆగష్టు 7,ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్పోరేట్ అనుకూల విధానాలకు వ్యవరేకంగా ఈ నెల 9న క్విట్ ఇండియా డే సందర్భంగా క్విట్ కార్పొరేట్స్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు బెస్తరాజు, వ్యాకాస జిల్లా సహాయ కార్యదర్శి పి.పక్కీర్‌సాహెబ్ పిలుపు నిచ్చారు. బుధవారం స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు కేంద్రంలో తగిన మద్దతు లేకపోయిన బిజెపి ప్రఝా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదని విమర్శించారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్పొరేట్స్‌కు మేలు చేసే విధంగా పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు పెంచేందుకు ఉందన్నారు. కావున 9న చేపట్టిన కార్యాక్రమాన్ని రైతులు, కార్మికులు వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి.రాజు, అశోక్, రవి, డి.బాబు తదితరులు పాల్గొన్నారు.

## పార్వతి కుటుంబానికి న్యాయం చేయాలి



**మంత్రాలయం,ఆగష్టు 7,ప్రభాతవార్త:**

గత నాలుగు రోజుల క్రితం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామ సమీపంలో ఉన్న మోడల్‌స్కూల్ బాలికల హాస్టల్‌లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న 10వ తరగతి విధ్యార్థిని కురువ పార్వత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షాబిర్‌భాష,తగరం థామస్ అన్నారు.మంగళవారం విధ్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ విధ్యార్థుల ఆధ ్వర్యంలో ధర్నా నిర్వహించారు.స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌లో ఆందోళన చేశారు.సుమారు గంటపాటు ట్రాఫిక్‌జామ్ అయ్యింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధ్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలను పూర్తిగా విచారించాలన్నారు.మోడల్‌స్కూల్ బాలికల హాస్టల్ వార్డన్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. విధ్యార్థిని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు రూ.20 లక్షల ఎక్ స్గ్రేషియా ఇవ్వాలన్నారు.అనంతరం తహశిల్దార్ సల్కాపురం రవికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో డిటి రాఘవేంద్ర,విఆర్ఓ భీమన్నగౌడ్ ఏఐఎస్‌ఎఫ్ నాయకులు వీరేష్,దివాకర్,మైఖేల్,రఘు,వీరు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ నిరసన



**బనగానపల్లె, ఆగస్టు7, ప్రభాతవార్త:**

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ మాలమహానాడు ఆధ్వర్యంలో వర్గీకరణ రద్దు చేయాలని మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్య క్షులు దస్తగిరి, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజులు డిమాండ్ చేశారు. బుధవారం బనగానపల్లె పట్టణంలోని అవుకుమెట్ట సెంటర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నల్లబ్యాడ్జీలతో వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాల మహానాడు రా ష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు పాలకులు కట్టుబడి ఉండాలని వారు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధమన్నారు. భారత రాజ్యాంగం ద్వారా దళితులకు కల్పించిన హక్కులు రిజర్వేషన్లు భవిష్యత్తులో పూర్తిగా తొలగించే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. వివిధ రాష్ట్రాల అభిప్రాయాలు తీసుకోకుండా ఏకపక్షంగా సుప్రీంకోర్టు ఎస్సీలను విడదీయడం దారుణమని వారు ఖండించారు. బీజేపీ దళితుల మధ్య చిచ్చు పెట్టడానికి కుట్రలో భాగమని వారన్నారు. ఆర్టికల్ 341 ప్రకారం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి బిల్లుకు రాష్ట్రపతి ఆమోదము ద్రవేయాలని అటువంటిది ఏమిలేకుండా ఎలా చేస్తారని వారు ప్రశ్నించారు. వర్గీకరణను పూర్తిగా విరమించుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సీనియర్ నాయకులు బెలూన్ సుబ్బరాయుడు, మాలమహానాడు గౌరవాధ్యక్షులు బండల స్వామిదాస్, సంజామల మండల అధ్యక్షులు జయరాముడు, భాస్కర్, కైప సత్యం, ఇటిక్యాల ఓబులేసు, పలుకూరు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత దుస్తులపై అవగాహన



**నందికొట్కూరు,ఆగష్టు 7,ప్రభాతవార్త:** జాతీయ చేనేత దినోత్సవం సంధర్భంగా స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం చేనేత రంగం మరియు వస్త్రాల యొక్క ప్రత్యేకత తెలుపుతూ అవగాహిన సదస్సు జరిగింది. ఈ సంధర్భంగా విద్యార్థులు చేనేత వస్త్రాలను ధరించి ఫ్యాషన్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఆర్.సునీత, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ డా.బి.పరిమళ, ఆకాడమిక్ కో-ఆర్డినేటర్ డా.రఘుపతిరెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిపాలు దేవుడిచ్చిన వరం



**52-బసాపురం(మంత్రాలయం),ఆగష్టు 7,ప్రభాతవార్త:** తల్లిపాలు దేవుడిచ్చిన ఓవరమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మిభాయి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని 52-బసాపురం గ్రామంలో తల్లిపాల వారోత ్సవాల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0-6 నెలల వరకు పిల్లలకు తప్పకుండా తల్లిపాలు ఇవ్వాలన్నారు.తద్వారా పిల్లలు పరిపుష్టిగా,బలంగా తయారవుతారన్నారు.బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టాలన్నారు.ఈ పాలతో బిడ్డకు ఖనిజాలు,మాంసకృత్తులు,విటమిన్ ఏ సమృద్ధిగా ఉంటాయన్నారు.వ్యాధినిరోధక శక్తిని ఇస్తాయన్నారు. కావున తల్లులు తప్పకుండా పిల్లలకు పాలు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం భాస్కర్,ఎంఎల్‌హెచ్‌పి నాగజ్యోతి,అంగన్‌వాడి టీచర్లు.ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## సదరం క్యాంపులో మానసిక రోగులకు మెరుగైన చికిత్సలు

**- సైకియాట్రి డాక్టర్ జి.సుజనాదేవి**



**ఆదోనిలీగల్, ఆగస్టు07, ప్రభాతవార్త,** ప్రభుత్వ జనరలల్‌ఆస్పత్రిలో వారానికి రెండు సార్లు ఏర్పాటు చేస్తున్న సదరం క్యాంపులో మానసిక రోగులకు మెరుగైన చికిత్సలు అందిస్తున్నట్లు ఆదోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సైకియాట్రిస్టు డాక్టర్ జి.సుజనాదేవి పేర్కొన్నారు. మంగళారం ఆస్పత్రి ఏర్పాటు చేసిన సదరం క్యాంపులో ఆమె వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రోగులకు మానసిక ఎదుగుదల లోపం, మానసిక రోగాలు ఉన్న రోగులను పరీక్షించి చికిత్సలు అందించారు. మందులు వాడి రెండు లేక ఆ సంవత్సరాలు తగ్గని వారికి ప్రభుత్వ పింఛన్‌కు దరఖాస్తుకు 40 శాతం ఉంటే దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. వారివారి ఆలోచన విధులు, క్యాటగిరీలను బట్టి చికిత్సలు అందిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అలాగే వినికిడికి సంబంధించి డాక్టర్ రవీంద్రదీపక్, ఆర్థో (ఎముకలు, కీళ్లు)కు సంబంధించి డాక్టర్ నాగరాజులు చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాలకు సంబంధించిన రోగులు ఆయా సచివాలయాల్లో పేర్లు నమోదు చేసుకున్నాక కేటాయింపుల్ప్రరరకారమే ఆస్పత్రుల్లో చికిత్సలు అందించి అర్హత సర్టిఫికెట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**రచ్చుమర్రి(మంత్రాలయం),ఆగష్టు 7,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు నగర్ల బంగారయ్య తల్లి నరసమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతిచెందింది.సమాచారం తెలుసుకున్న టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి సోదరుడు రఘునాథ్‌రెడ్డి మృతురాలి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు.టిడిపి నాయకుల కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.వీరివెంట నాయకులు శివ,ఉసేని,వీరేష్,ఉరుకుందు, నరసింహులు,శీనయ్య,తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్బందులు లేకుండా తాగునీటిని సరఫరా చేస్తాం



**కల్లుదేవకుంట(మంత్రాలయం),ఆగష్టు 7,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీటిని సరఫరా చేస్తామని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వేదస్వరూప అన్నారు.మంగళవారం గ్రామంలోని తాగునీటి ట్యాంకును పరిశీలించారు.ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ కొంతమంది గ్రామ ప్రజలు గ్రామంలో తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదంటూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాగునీటి సమస్యను పరిశీలించడానికి గ్రామానికి వెళ్ళడం జరిగిందపన్నారు.కొంతమంది ఎస్‌సి కాలనీ వాసులు ట్యాంకునుండి ప్రత్యేకంగా కుళాయిలు వేసుకోవడం ద్వారా ఇతర కాలనీ వాసులకు తాగునీరు అందడం లేదని ఫిర్యాదు ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఎస్‌సి కాలనీ వాసులు కుళాయిలు వేసుకోవడం జరిగిందన్నారు.వీరితో పాటు ఇతర కాలనీ వాసులు ఎక్కువగా కుళాయిలు వేసుకున్నట్లు గుర్తించామన్నారు.అదేవిధంగా గ్రామ వాటర్‌మెన్ తాగునీరు సమయానికి వదలడం లేదన్న ఫిర్యాదు మేరకు విచారణ చేశామన్నారు.తుంగభద్ర నదిలో నీరు ఎక్కువగా ఉన్నందున వరదనీరు తాగితే ప్రజలు అనారోగ్యాలకు గురవుతారన్న ఉద్దేశంతోనే నీరు వదలలేదన్నారు.కావున గ్రామ ప్రజలకు తాగునీటిని ఇబ్బందులు లేకు ండా సరఫరా చేస్తామన్నారు.వీరివెంట ఈఓఆర్‌డి ప్రభావతి తదితరులు ఉన్నారు.

# సిద్ధాపురం గ్రామంలో మూగ జీవాలకు టీకాలు

## : పశుసంవర్ధకశాఖ తులసి ఆధ్వర్యంలో వైద్యసేవలు

## : గేదలు, పొటెళ్లు, మేకలు, గొర్రెలకు వ్యాది నివారణ చర్యలు



**ఆత్మకూరు,ఆగష్టు07, ప్రభాతవార్త:** వర్షాకాలంలో ఆనారోగ్యంతో బాధపడుతున్న మూగజీవాలకు టీకాలు వేసేందుకు పశుసంవర్ధక శాఖ అధికారులు అన్ని చర్యలు చేపట్టి మండల పరిధిలోని సిద్దాపురం గ్రామంలో కొందరు ఇళ్ళలో పాడి రైతులతో పొటెళ్లు, మేకలు, గేదులు, ఆవులు, గొర్రెలకు ఎలాంటి వ్యాదులు సోకకుండా ముందస్తుగానే వ్యాది నివారణ చర్యల క్రింద టీకాలు వేయడం జరిగిందని సిద్దాపురం గ్రామానికి చెందిన పశుసంవర్ధకశాఖ సహాయకులు తులసి బుదవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో మూగ జీవాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు పశువులకు, గేదలకు వ్యాదులను అరికట్టేందుకు పశుసంవదర్ధకశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టీకాలు వేయడం జరుగుతుందని గుర్తు చేశారు. ముఖ్యంగా గ్రామంలో లక్ష్మన్న అనే రైతుకు కొన్ని పొటెళ్లు, గొర్రెలకు టీకాలు వేశామని గుర్తు చేశారు. ఆనారోగ్యంతో బాదపడుతున్న వాటిని పరిశీలన చేయడం జరిగిందన్నారు. ఏదైన మూగ జీవాలు వ్యాది లక్షణాలతో బాధపడుతే వెంటనే గ్రామస్తులు తమ దృష్టికి తీసుకోని రావాలని వివరించారు. జోల్లు రోగం, ముద్ద చర్మ వ్యాది దూడలకు సోకే వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలని వివరించారు. సీజనల్ వ్యాదుల పట్ల రైతులు నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పశుసంవర్ధకశాఖ అధికారులకు సమాచారం అందించే విదంగా ముందుకు రావాలని కోరారు.

# పురుగుల మందు సేవించి గిరిజనుడు ఆత్మహత్య



**కొత్తపల్లి, ఆగష్టు 7, ప్రభాతవార్త:** పురుగుల మందు సేవించి గిరిజనుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఎర్రమఠం గూడెంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ హరిప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఎర్రమఠం గూడెంకు చెందిన కుడుముల లింగన్న (20) అదే గూడెంకు చెందిన లింగేశ్వరిని రెండెళ్ళ క్రితం వివాహం చేసుకున్నారు. వీరికి సంతానం కాలేదు. దీనికి తోడు భార్య ప్రవర్తన సరిగా లేక భార్య భర్తల మధ్య తరచు గొడవలు వచ్చేవి. మంగళవారం రాత్రి భార్య భర్తలు ఇద్దరు గొడవ పడ్డారు. దీంతో మనస్థాపానికి గురైన లింగన్న ఇంట్లో ఏవరు లేని సమయంలో పురుగుల మందు తాగాడు. అపస్మారకస్థితిలో ఉన్న లింగన్నను కుటుంబ సభ్యులు 108 వాహనంలో వైద్యం కోసం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక రాత్రి మృతిచెందినట్లు తెలిపారు. బుధవారం మృతుడి తండ్రి కుడుముల తిక్కన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తపల్లి ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు.

# వరదబాధితులకు విరాళాలు సేకరణ



**పాములపాడు, ఆగష్టు 7, ప్రభాతవార్త:** కేరళలోని వయునాడ్ ప్రాంతంలో వరదల్లో సర్వం కోల్పోయిన బాధితుల కోసం బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాములపాడులో విరాళాలు సేకరించారు. ఈసందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు స్వామన్న, వెంకటేశ్వర్‌రావులు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని వయునాడ్‌లో కొండచరియలు విరిగిపడి సర్వం కోల్పోయిన వరదబాధితులకు ప్రతిఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. వరదల్లో మృతిచెందిన బాధిత కుటుంబాలకు తక్షణమే రూ.5 లక్షలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయం అందించాలని, నిత్యావసర సరుకులు అందజేయాలని డిమాండ్ చేశారు. వరద బాధితులకు దాతలు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం పాములపాడులోని దుకాణాల వద్ద విరాళాలు సేకరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు జగన్నాధరావు, నారాయణ, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎంసీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి: ఎస్ఐ..



**కోసిగి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** పాఠశాల యాజమాన్య కమిటీ(ఎస్ఎంసీ) ఎన్నికలను అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సజావుగా షెడ్యూల్ ప్రకారమే నిర్వహించాలనిఎస్ఐ సతీష్ కుమార్ తెలిపారు.. బుధవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలహెచ్ఎంలతో సమావేశం ఏర్పాటు చేసారు.. మండల విద్యాధికారి మొయినుద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎస్ఐసతీష్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 8వ తేది అనగా గురువారం నిర్వహించే స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు సహకరించాలన్నారు.. ఎలాంటి లోపాలు, అవరోధాలకు తావు లేకుండాప్రశాంత వాతావరణంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుల ఎన్నికతో పాటు, చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నికలనుజరపాలన్నారు..ముఖ్యంగా విద్యాసంస్థలలో ఎలాంటి ఘర్షణ వాతావరణంను సృష్టించే సందర్భం ఏర్పడితే వెంటనే తమకు సెల్‌ఫోన్ ద్వారా తెలియజేయాలన్నారు..ఒకవేళ అవాంఛనీయ సంఘటనలు ఏర్పడుతున్నట్లు తెలిసే బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు..కావున ఈ ఎన్నికలకు సంబంధించి ప్రతి హెచ్ఎం తప్పని సరిగా సజావుగా జరిగేలా చూడాలని కోరారు..ఈసమావేశంలో ఎంఈవో-2, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థినీలకు నాణ్యమైన ఆహారాన్ని అందించండి

**- మండల తెదేపా అధ్యక్షులు టిఇ.బలరాంగౌడ్**



**వెల్దుర్తి,ఆగస్టు7,ప్రభాతవార్త :** అంబేద్కర్ గురుకులం పాఠశాల విద్యార్థినీలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మండల తెదేపా అధ్యక్షులు టిఇ.బలరాంగౌడ్,తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి ప్రిన్సిపాల్‌కు సూచించారు.పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు ఆదేశాల మేరకు బుధవారం వారు వెల్దుర్తి పట్టణ సమీపంలో గల గురుకుల పాఠశాలను సందర్శించి మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించి విద్యారినీలతో కలిసి సహాంపక్తి భోజనం చేశారు.మెనే ప్రకారం అందిస్తున్న ఆహారం పట్ల ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మిని వారు అభినందించారు.పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు యం.బజారు,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరి పై కేసు నమోదు

**బేతంచెర్ల, ఆగస్టు7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన ఎస్.మహమ్మద్ గౌస్ అనే వ్యక్తిని చంపుతామని బెదిరించడంతో బాధితుడి ఫిర్యాదు మేరకు ఇద్దరి పై కేసు నమోదుచేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ ఎం.వి.రమణ బుధవారం తెలిపారు. వివరాల మేరకు గ్రామానికి చెందిన తెలుగు వెంకటేశ్వరమ్మకు చెందిన ఫ్యాక్టరీని గౌస్ లీజుకు తీసుకుని నిర్వహిస్తున్నారు. సంబంధిత ఫ్యాక్టరీకి లీజు చెల్లించే విషయంలో ఆలస్యం కావడంతో తనను నానా దుర్భషలాడి దాడి చేశారని కేసు పెట్టేందుకు పోలీస్‌స్టేషన్‌కు వస్తుండగా గ్రామంలోని మద్దిలేటిస్వామి ముఖద్వారం వద్ద మరోమారు అడ్డుకుని చంపుతామని బెదిరించడం జరిగిందని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

# ఆవుల బెడద నుండి పంటలను రక్షించండి

**- రైతులు, రైతు సంఘం ప్రతినిధుల ఆవేదన**



**బేతంచెర్ల, ఆగస్టు7, ప్రభాతవార్త:** పట్టణంలో వీధుల గుండా సంచరించే ఆవులు పంట పొలాల్లోకి వెళ్లి పంటలను నాశనం చేస్తున్నాయని వాటి నుండి తమ పంటలను రక్షించాలని రైతులు, రైతు సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని బయట పేటకు చెందిన కుంచె మహేశ్వరరెడ్డి, పాలెం భాస్కర్‌రెడ్డి అనే రైతులు సమీపంలోని పొలాలను కౌలుకు తీసుకుని మొక్కజొన్న, కంది పంటలను సాగు చేశారు. పట్టణంలో వీధుల్లో సంచరిస్తున్న దాదాపు 40 ఆవులు వారి పంట పొలాల్లోకి వెళ్లి నాశనం చేశాయని రైతులు మహేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డిలతోపాటు రైతు సంఘం ప్రతినిధులు బుగ్గన రమణారెడ్డి, నాగభూషణంరెడ్డిలు తెలిపారు. సంబంధిత ఆవులను ఎవరివనేది గుర్తించడానికి చర్యలు చేపట్టకపోవడం ఇబ్బందిగా మారిందని సంబంధిత ఆవులు రైతులకు సంబంధించినవికావని కబేళాలాలకు తరలించేవారే వాటిని కొనుగోలుచేసి పట్టణంలో వదిలిపెట్టడంతో అవి గ్రామ సమీపంలోని పంట పొలాల్లోకి వెళ్లి పంటలను నాశనం చేస్తున్నాయన్నారు. బందలదొడ్డిలో ఆవులను నిర్బందించగా సంబంధిత వ్యక్తులు కేవలం జరిమానా చెల్లించి మరల వాటిని వీధుల్లోకి వదలడం జరుగుతుందని దీని వల్ల రైతులకు అనునిత్యం పంట నష్టం జరుగుతుందని వెంటనే అధికారులు, పాలకులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాక పట్టణంలోను వర్షాకాలం వస్తే ఆవులు దుకాణాల ముందు రచ్చ రచ్చ చేసిపెడుతున్నాయని వ్యాపారులు సైతం వాపోతున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులుకాని, పాలకులుకాని వీధుల్లో తిరిగే ఆవులను నియంత్రించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పట్టణవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఆవుల బెడద నుండి రైతులకు, పట్టణవాసులకు ఉపశమనం కలిగించాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరుగైన వైద్యఆరోగ్య సేవలు అందించాలి

**: ఈనెల 20న జరిగే జాతీయ నూలుపురుగుల దినోత్సవంను విజయవంతం చేయండి**

**- డాక్టర్ గోపాల్**



**ఆత్మకూరు,ఆగష్టు07,ప్రభాతవార్త:** బైర్లూటి ప్రాధామిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలోని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందించే విదంగా ముందుకు వెళ్లాలని బైర్లూటి ప్రాధామిక ఆరోగ్య వైద్యాధికారి గోపాల్ పేర్కొన్నారు. బుదవారం మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో ప్రభుత్వ ప్రాదామిక పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వతేదిన జాతీయ నూలు పురుగుల నివారణ దినోత్సవంను విజయవంతం చేసే విదంగా ఆరోగ్యశాఖ సిబ్బంది ముందుండాలని వివరించారు. పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులు చేతుల పరిశుభ్రత బోజనానికి ముందు మలవిసర్జన తర్వాత తప్పని సరిగ్గా చేతులు సబ్బుతో శుభ్రపర్చుకోవాలని తెలియజేశారు. సీజనల్ వ్యాదులతో విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య జాగ్రత్తలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రజిత, ఆరోగ్య కార్యకర్త మహేశ్వ రమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గోన్నారు.

# రైతు ఆత్మహత్యపై అధికారుల విచారణ



**వెల్దుర్తి,ఆగస్టు7,ప్రభాతవార్త :** మంలంలోని రామళ్లకోట గ్రామంలో ఈనెల4న అప్పుల బాధ తాళలేక రైతు కల్లా రామక్రిష్ణుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై అధికారులు బుధవారం ఆ గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు.మండల కమిటీకి చెందిన తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ,ఎస్సై సునీల్‌కుమార్,మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాషతో పాటు పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్ కుటుంబసభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.ఇందుకు సబంధించిన నివేదికను ప్రభుత్వానికి పంపుతామన్నారు.

# కార్యకర్తలకు రక్షణ కవచం.. జనసేన సభ్యత్వం..

**- జనసేన పార్టీ సభ్యత్వ కార్యక్రమం విజయవంతం..**



**కోసిగి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** సమాజం పట్ల బాధ్యత, దేశం పట్ల నిస్వార్థ భక్తి కలిగి ప్రజల కోసం తన జీవితాన్ని ఫణంగా పెట్టి పోరాడిన జనసేనాని పవన్‌కళ్యాణ్ ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించారని జనసేన పార్టీ నాయకులు హనిమేష్, రామాంజి. గణేష్‌లు, యేసేబులుఅన్నారు..కోసిగి మండలంలో పాటు పలు గ్రామాల్లో జనసేన పార్టీ కోసిగి మండల నాయకుల ఆధ్వర్యంలో జనసేన క్రియశీలకసభ్యత్వ నమోదు కార్యక్రమం నాలుగో విడుత దిగ్విజయంగా ముగిసింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్‌లాంటి నిస్వార్థ ప్రజా పోరాటయోధులు రాజకీయాల్లో అరుదుగా ఉంటారని కొనియాడారు.. ప్రజలిన్న కన్నబిడ్డల్లా, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే మహానాయకుడు పవన్ అని వ్యాఖ్యానించారు.. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకి ధైర్యాన్నిగొప్ప భరోసాని ఇచ్చేందుకే క్రియాశీలక సభ్యత్వంతో ప్రమాదబీమాని కల్పిస్తు పవన్ నిర్ణయం తీసుకున్నారన్నారు.. ఇప్పటి వరకుసుమారు 15 వందల వరకు సభ్యత్వాని చేసిన వాలంటరీలను అభినందించారు.. కాగా జనసేన పార్టీ ఇంచార్జిగా చెప్పుకునే నాయకుడు ఎన్ని సభ్యత్వాలు చేసారో తెలుపాలన్నారు..నిజమైన జనసేన పార్టీ నాయకులే ఈలాంటి సభ్యత్వంను చేయించగలరన్నారు.. ముఖ్యంగా భారతదేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా ఆపత్కాలంలో కార్యకర్తలకు, వారి కుటుంబాలకుఅండగా నిలిచేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు..అనంతరం కోసిగి సర్కిల్‌కుకొత్తగా వచ్చిన సిఐ మంజునాథ్‌ను జనసేన పార్టీ నాయకులు కలిసి సన్మానించారు.. ఈ కార్యక్రమంలో రమేష్, సత్య,మారెప్ప, అబ్దుల్‌ఖాదర్, లక్ష్మన్న, అంజి, ప్రసాద్, ఎర్రిస్వామి, మాబువలి, చిన్న సర్ఫరుద్దిన్, గణేష్, భీమా, మల్లి, తదితరులుపాల్గొన్నారు..

# గుండెకు శస్త్రచికిత్స తీసుకుంటూ కొలుకోలేక మృతి చెందిన ప్రముఖ వైద్యులు

**: పలువురు ప్రముఖులు మృతదేహనికి ఘనంగా నివాళ్లులు**

**: సంతాపం తెలిపిన ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాల వైద్యులు, సిబ్బంది**



**ఆత్మకూరు,ఆగష్టు07,ప్రభాతవార్త:** గుండె పోటుతో ఆనారోగ్యంగా బాధపడుతూ గుండెకు శస్త్ర చికిత్స తీసుకుంటూ కోలుకోలేక బుదవారం తెల్లవారుజామున హైద్రబాద్‌లో ఓ ప్రవేట్ ఆసుపత్రిలో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వెంకటరమణ మృతిపై పలువురు ప్రముఖులు తోటి వైద్య అధికారులు ప్రభుత్వ వైద్యశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సంతాపం తెలియజేశారు. ముందుగా వైద్యశాల సూపరిడెంట్ డాక్టర్ రాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమంను ఏర్పాటు చేశారు. నేడు పెద్దఎత్తున్న అంతక్రియలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎంతో మంది నిరుపేదలకు వైద్యసేవలు అందించి పేద ప్రజలో వైద్యాధికారిగా ఆయన సేవలు స్మరించుకుంటున్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఆత్మకూరు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలలో బైర్లూటి ప్రాధామిక వైద్య ఆరోగ్యశాఖ, కొట్టాలచెరువు ప్రాధామిక వైద్యఆరోగ్యశాఖ ఆత్మకూరు సామాజిక వైద్యశాఖలో అనేక సేవలు అందించారు. నందికొట్కూరు నియోజకవర్గంలోని కొత్తపల్లి మండలం ఎం.లింగాపురం గ్రామంలో జన్మించిన డాక్టర్ వెంకటరమణ ఎస్టీ సామాజిక వర్గంలో ఉన్నత చదువులు చదివి నేడు వైద్య వృత్తిలో ఎంతో మంది పేద ప్రజలకు వైద్యసేవలు అందించి ఆనారోగ్యంతో బాదపడుతూ గుండెకు శస్త్ర చికిత్స చేయించుకోని కోలుకోలేని పరిస్థితిలో మృతి చెందడం జరిగింది. కుటుంబ సభ్యులు, బందువులు, స్నేహితులు, శ్రేయోబిలాషులు వెంకటరమణ మృతి పట్ల సంతాపం తెలియజేసి సోకసంద్రంలో మునిగారు.



# శ్రీశైలం డ్యామ్‌ను సందర్శించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, ఆగస్టు7, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలోని శ్రీశైలం నియోజకవర్గం పరిధిలోని సున్నిపెంట సమీపంలో గల నీలం సంజీవరెడ్డి డ్యామ్‌ను బుధవారం బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ఇటీవలే నూతనంగా అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో వరుణదేవుడు కరుణించి సకాలంలో రాష్ట్రమంతటా వర్షాలు కురవడంతో చెరువులు, ప్రాజెక్టులన్ని జలకళను సంతరించుకున్నాయన్నారు. తద్వారా రైతన్నలు తాము వేసిన పంటలు బాగా పండి దిగుబడి సమృద్ధిగా వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే శ్రీశైలం డ్యామ్‌ను పరిశీలించడం జరిగిందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో నీరు అధికంగా ఉండడంతో గోరుకల్లు నుంచి బనగానపల్లెకు నీటిని పెద్దఎత్తున విడుదల చేయడం జరిగిందని దీంతో ఖరీఫ్ పంట వేసే రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శేషారెడ్డి, నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, గోపాల్, శ్రీను తదితరులు ఉన్నారు.

**మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని మరా ్యదపూర్వకంగా కలిసిన సున్నిపెంట టీడీపీ నాయకులు :** శ్రీశైలం నియోజకవర్గంలోని సున్నిపెంటకు చెందిన టీడీపీ నాయకులు జంకే సుబ్బారెడ్డి, శ్రీకాంత్, రూపేష్, జావీద్, నజీర్‌లు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని సున్నిపెంటలోని ఏపీజెన్‌కో గెస్ట్‌హౌస్ నందు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. అనంతరం బీసీ రాజారెడ్డితో వారు పార్టీ కార్యకలాపాల పై ముచ్చటించారు.

# అంబాపురం సర్పంచ్ హత్యాయత్నం విషయం పై పోలీసుల విచారణ

**బేతంచెర్ల, ఆగస్టు7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంబాపురం గ్రామ పంచాయతీకి చెందిన సర్పంచ్ కె.శ్రీనివాసుల యాదవ్ హత్యాయత్నం విషయం పై పోలీసులు బుధవారం విచారణ జరిపినట్లు తెలిసింది. గ్రామంలోని తాగునీటి కోసం సర్పంచ్ ఓవర్‌హెడ్ ట్యాంకు వద్ద ఉన్న బోరు మోటర్‌ను స్విచ్ ఆన్ చేసేందుకు వెళ్లి విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. షాక్ నుండి కోలుకున్న సర్పంచ్ మోటర్‌కు విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను గమనించగా స్టాటర్ వద్ద ఉన్న వైర్ల పై ప్లాస్టిక్ తొడుగును తొలగించి నేరుగా విద్యుత్ షాక్ తగిలేలాగా గుర్తు తెలియని దుండగులు కుట్రపన్నినట్లు గుర్తించానని పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీని పై పోలీసులు విచారణ చేపట్టారు. తనను హతమార్చేందుకే కుట్రపన్నినట్లు తెలుస్తుందని సర్పంచ్ అన్నారు.

# వంధత్వంపై అవగాహన

**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 7, ప్రభాతవార్త:** వంధత్వంపై అవగాహన ప్రచారం కోసమే మ్యూజిక్ ఆఫ్ హోప్ ప్రారంభించినట్లు ఫెర్టీ నైన్ పెర్టిలిటి సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు సిఈఓ దినేష్ గాధియా, మెడికల్ డైరెక్టరు డా.జ్యోతిలు సంయుక్తంగా తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఐవిఎఫ్ పిల్లలు వారి కుటుంబ సభ్యులు పెర్టి 9 ట్యూన్‌ను అయా కేంద్రాల్లో విడెదల చేసినట్లు తెలిపారు. హృదయపూర్వక, పున కలయిక ఐవిఎఫ్ ప్రచారాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లోని ముఖ్యమైన 15 ప్రాంతాల్లో వీధి నాటకాలు ప్రదర్శిస్తు ఈ టా ్యబ్‌ను విడుదల చేసినట్లు వారు వివరించారు. వంధత్వ చికిత్సలు అందుబాటు ధరలకు అందిస్తున్నప్పుడు మా రోగులందరికి కారుణ్య సంరక్షణ, మద్దతు తెలపడానికి తమకేంతో గర్వంగా ఉందన్నారు. ఐవిఎఫ్ విధానాలపై ప్రతే ్యకంగా 25శాతం తగ్గింపు అందిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు.

# అటవీశాఖలో జరిగే నేరాలను అరికట్టేందుకు.. ప్రత్యేక నిఘా

- ఫ్లైయింగ్ స్క్వాడ్ డీఎఫ్ఓ రామకొండారెడ్డి
- ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు
- వన్యప్రాణుల సంరక్షణ అడవి సంపద, స్మగ్లరుల వేటను నిర్మూలించడమే ఆశయం






**ఆత్మకూరు, ఆగస్టు07, ప్రభాతవార్త:** పెద్దపులుల అభయారణ్యం పరిధిలో జరిగే నేరాలను అరికట్టే విధంగా ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని ఆత్మకూరు ఫ్లైయింగ్ స్క్వాడ్ డిఎఫ్ఓ రామకొండారెడ్డి ప్రభాతవార్తతో బుధవారం ప్రత్యేకించి మాట్లాడారు.. ముఖ్యంగా ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలో జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నా మని వివరించారు. వన్యప్రానుల సంరక్షణ అడవి సంపద స్మగ్లరుల వేటను నిరూ ్మలించే విధంగా అటవీశాఖ అధికారులు విధులు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండా సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ఎంతటి వారిపైనైన చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. నల్లమల అటవీ సమీపంలోని గ్రామీణ ప్రాంతాలను వన్యప్రానులపై ప్రతి రోజు సమాచారం తెలుసుకునే విదంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ ముందుకు వెళ్తుందని గుర్తు చేశారు. డివిజన్ పరిధిలోని పలు రేంజ్‌లలోని ఆసాంఘిక శక్తులకు కొమ్ముకాస్తున్న కొందరిపై ప్రత్యేక నిఘా విభాగంను ఏర్పాటు చేసి అటవీ హక్కుల చట్టం క్రింద ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంతో అరుదైన వన్యప్రాని జంతుజాలం నల్లమలలో ఉన్నప్పటికి వాటిని పరిరక్షణ చేసే విదంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని వివరించారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ పరిధిలో జరిగే అటవీశాఖ అధికారుల సేవలు ప్రకాశం, నంద్యాల జిల్లాలోని మార్కాపురం, గిద్దలూరు, ఆత్మకూరు డివిజన్‌ల పరిదిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తామని అన్నారు. ఏదైన సమాచారం ఉంటే నేరుగా ఫ్లైయింగ్ స్క్వాడ్ డిఎఫ్ఓ దృష్టికి తీసుకోని రావాలని ప్రజలకు విన్నవించారు.

# మూల పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

- అలగనూరు జిర్వాయర్ మరమ్మతులు చేయించి రైతులను ఆదుకుంటాం
- రైతులకు తాగు, సాగునీరు అందేలా కృషి చేస్తా : ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



**గడివేముల, ఆగస్టు07, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో వెలిసిన శ్రీ మూలపెద్దమ్మ తల్లిని బుధవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి అమ్మవారి తీర్ధ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అలగనూరు రిజర్వాయర్ మరమ్మతులు రూ.3 కోట్లు వ్యంతో పూర్తి అవ్వాల్సి ఉండగా కమీషన్ల కోసం గత నాయకుల నిర్లక్ష్యం వల్ల ఇప్పుడు దాదాపు రూ.35 కోట్ల వ్యయం అవసరం అయ్యేంతవరకు తెచ్చారన్నారు. ప్రతి రైతన్నకు సాగునీరు, తాగునీరు అందేలా తప్పక కృసి చేస్తామన్ననరు. రిజర్వాయర్ మరమ్మతు పనుల నివేదికను రాష్ట్ర సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లామని, ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించారన్నారు. త్వరలోనే రిజర్వాయర్ మరమ్మతు పనులు పూర్తి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం లాగా కాకుండా ఈ కూటమి ప్రభుత్వం రైతులను కచ్చితంగా ఆదుకుంటామని, ఇది రైతుల ప్రభుత్వమన్నారు. అలాగే మండలకేంద్రమైన గడివేములలో ప్రధాన సమస్య అయిన బైపాస్‌సమస్యను రోడ్డు రవాణా మంత్రి దృష్టికి తీసుకెళ్లామని వారు ఈ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారన్నారు. బైపాస్ సమస్య త్వరలోనే తప్పకకుండా నెరవేరుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర దేశం సత్యనారాయణరెడ్డి, మంచాలకట్ట శ్రీనివాసరెడ్డి, చిందుకూరు సర్పంచ్ అనసూయమ్మ, దేశం నరేంద్రరెడ్డి, దేశం రమణారెడ్డి, బి.రమణారెడ్డి, రామచంద్రారెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, హర్ష, మాజీ సర్పంచ్ జమాల్‌బాషా, జనసేన నాయకులలు సాయి, ఐటీడీపీ బీవీఎన్ రాజు, రాజునాయక్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## హోంమంత్రిని మర్యాద పూర్వకముగా కలిసిన తులశిరెడ్డి



**నంద్యాల, అగస్టు 7,ప్రభాతవార్తప్రతినిధి** రాష్ట్ర హోంమంత్రి వలగపూడి అనితను రాష్ట్ర తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాలకు చెందిన లాయరు తులశిరెడ్డి మర్యాద పూర్వకముగా కలిసి అబినందనలు తెలిపారు. బుదవారము విజయవాడలో మంత్రి నివాసము వద్ద లాయరు కలిశారు. ఈసందర్భముగా లాయరుతో హోంమంత్రి మాట్లాడుతూ ఈ మద్య కాలంలో నంద్యాల జరిగిన సంఘటనలు మరియు శాంతి భద్రతల విషయాలుపైన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భముగా తాతిరెడ్డి తులసిరెడ్డి మేడ దృష్టి పలు విషయాలను తెలియజేశారు.

## సీతారామపురం వైసిపి నేత హత్య కేసులో నిందితులు అరెస్టు

**నంద్యాల, అగస్టు 7,ప్రభాతవార్తప్రతినిధి** మహానంది మండల పరిదిలోని సీతారామపురం జరిగిన వైసిపి నేత సుబ్బరాయుడు హత్య కేసుల్లో నిందితులను అరెస్టు చేసినట్టు నందా ్యల ట్రాపిక్ ఇస్పెక్టరు ఇస్మాయిల్ చెప్పారు. ఈ నెల 3వ తేదిన అర ్ధరాత్రి 12.20గంటల ప్రాంతములో పసుపులేటి సుబ్బరాయుడు (68) కత్తులతో రాళ్లతో కట్టెలతో ఇనున రాడ్లతో76 దాడి చేసి కొట్టి తీవ్రమైన రక్తగాయాలు చంపారని చెప్పారు. ఈకేసులో అదేగ్రామానికి చెందిన టిడిపి పార్టికి చెందినటు వంటి బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డి వర్గానికి చెందిన వంటి 11మంది నిందితులను7వ తేదిన ఉదయంయ చాపిరేవుల రోడ్‌లో చాపిరేవుల అండర్ పాస్ దగ్గర అరెస్టు చేవామని చెప్పారు. నిందితులను జిల్లా యస్‌పి అదిరాజ్‌సింగ్ రాణా అదేశాలు డియస్‌పి రవీంద్రనాదరెడ్డి నేతృత ్వలో అరెస్టు చేశామని చెప్పారు.అరెస్టు చేసిన వారితో బుడ్డారెడ్డి ప్రభాకరరెడ్డి వంగాల లోక్కిరెడ్డి, వంగాల పుల్లారెడ్డి, బుడ్డారెడ్డి లక్ష్మినాగశేఖరరెడ్డి తాలూరి శ్రీనివాసులు, పెరుమాల్ల వెంకటరమణమైలాపురము రామచంద్రారెడ్డి దూదేకుల బాలవుశేని, జిల్లె బాస్కరు, గని రంగస్వామి, వంగా ఈశ్వరరెడ్డి అరెస్టు చేసి వారి వద్దనుండి హత్యకు ఉపయోగించిన మూడు కత్తులు, మూడుకట్టెలు, రెండు సెల్‌ఫోన్‌లు, స్కోడా కంపెనీకి చెందినకారు నెంబరు ఎపి 21 యం 3333, మరియు పార్చునర్ కంపెనీలకి చెందిన కారు నెంబరు ఎపి 404251లను స్వాదీనము చేసుకున్నట్లు చెప్పారు.

## పశువైద్యశాల స్థలదాతలను విస్మరించడామా.!

: మందడిపై బైరెడ్డి వర్గీయులు మండిపాటు

**జూపాడుబంగ్లా, ఆగస్టు 7 ప్రభాతవార్త** జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ఈఓ ధర్మారెడ్డి మిత్రులంతా కలిసి ఇచ్చిన ఆర్థిక సాయంతో నిర్మించిన పశువైద్యశాలను ఎంఎల్ఎ జయసూర్య, నంద్యాల టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానంద రెడ్డిలు బుధవారం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఎ బైరెడ్డి వర్గీయులు కరుణారరెడ్డి స్వగ ృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ పశువైద్యశాల ప్రారంబోత్సవం బోర్డులో రస్తా స్థలదాత పేరును విస్మరించడం పట్ల మండిపడ్డారు. పశువైద్యశాల నిర్మాణానికి ఎలాంటి సహాకారం అందివ్వని మాజీ ఎంపిపి మందడి వెంకటరమణారెడ్డి పేరును బోర్డుపై ఎలా వేస్తారని వారు ప్రశ్నించారు. సూమారు 15 సెంట్ల విలువైన స్థలాన్ని రస్తాకు విరాళంగ ఇచ్చిన కరుణాకరరెడ్డి పేరును విస్మరించడం విడ్డూరంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో మందడి కరుణాకరెడ్డి, స్వామిరెడ్డి, చల్లాశేఖరరెడ్డి, చెంచిరెడ్డిలు పాల్గొన్నారు.



## ఆదోని సెబ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సెబ్ డిప్యూటీ కమిషనర్

– అక్రమ మద్యం సరఫరా, నాటుసారా కట్టడికి చర్యలు తీసుకోవాలని ఆదేశం



**ఆదోనిటౌన్, ఆగస్టు07, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని సెబ్ స్టేషన్‌ను బుధవారం అనంతపురం నోడల్ సెబ్ డిప్యూటీ కమిషనర్ టి.విజయశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు స్టేషన్‌లోని కేసులు, ప్రాపర్టీ, పట్టుబడిన వాహనాలను పరిశీలించారు. పలు సూచనలు తెలియజేశారు. త్వరితగతిన పట్టుబడిన మద్యాన్ని ధ్వంసం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ మద్యం సరఫరా, నాటుసారా కట్టడికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమ మద్యం, నాటుసారా తయారీకి పాల్పడే వారు ఎంతటివారినైనా వదిలిపెట్టరాదని, శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈయన వెంట సెబ్ సీఐ విన్నీలత, సెబ్ ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

## మారక ద్రవ్యాల కాసేపే అనందానిస్తాయి



**కోవెలకుంట్ల, అగస్టు 7,ప్రభాతవార్త** మారక ద్రవ్యాలు అనేవి మీకు కాసేపు అనందాని ఇస్తాయి అటు తర్వాత మీకు దుఖాన్ని అందిస్తాయని కోవెలకుంట్ల జూనియర్ జర్జి షేక్ అబ్దుల్ రహామాన్ అన్నారు హైకోర్టు అదేశాల మేరకు స్థానిక సనా డిగ్రీ కాలేజిలో మారక ద్రవ్యాలు వాటి కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగామణ సదస్సు జర్జి అబ్దుల్‌రహామాన్ అద్వర్యంలో నిర్వహించారు. ఈసందర్బముగా జరి ్జ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజము విద్యార్థులు చెడుమార్గంలో పయనించడానికి చాలా మార్గాలున్నాయి. కాని మంచి మార్గం ఒక్కటే మీకు ఉత్తమ విద్యను అభ్యసిస్తే ప్రపంచమే మీ కాళ్ల వద్దకు వస్తుంది. విద్యార్థి దశలో మంచి అలవాట్లు ఉంటే మీరు విద్యాలో మేటికి ఉంటే ఉజ్వలమైన భవిషత్తు ఉంటుందని చెప్పారు. అదే మారక ద్రవ్యాలకు అలవాటుపడితే అవి కాసేపు సుఖాన్ని, అనందాని ఇస్తాయి అటు తర్వాత మీమ్ములను ఈ సమాజము చాలా చిన్న చూపుతచూస్తుంది మిమ్ములను కన్న తల్లిదండ్రులకు మీరు దూరమౌతారని చెప్పారు. ఒక్క సారి మత్తుకు బానీస అయితే మీ జీవితము అందకారము అవుతుందన్నారు. మీ తల్లిదండ్రులు మీ వంటిపైకి నల్లకోటు, స్కెత స్కోపు తెప్పించాడానికి మీ తలపైకి మూడు సింహాల టోపినీ రప్పించడానికి వారు పడుతున్న కష్టాన్ని ఒక్క సారి నెమరు వేసుకుంటే మీరు జీవితములో ఉన్నత శిఖరాలు అదిరోహిస్తారని చెప్పారు ఈ కార్యక్రమంలో సిఐ జయచంద్ర, సెబ్ సిఐ, బార అసోషియేషన్ అద్యక్షులు శ్రీనివాసులు, కార్యదర్శ ఓబులేసు, లాయర్లు జియల నరసింహులు,శ్రీకాంత్, నాగేషు, తదితరులు పాల్గొన్నారు.

## వార్తా ప్రభావం స్పందించిన అధికారులు..

- రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించిన ఎస్ఐ
- కృతజ్ఞతలు తెలియజేసిన వాహనదారులు

**గడివేముల, ఆగస్టు07, ప్రభాతవార్త;** గత నాలుగైదు రోజుల క్రితం కొరపోలూరు నుంచి రేగడ గూడూరు వెళ్లే రహదారిలో బిలకలగూడూరు బాట సమీపంలో నడి రోడ్డుపై వేపచెట్టు విరిగి పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బుధవారం వార్తా దినపత్రికలో రాకపోకలకు తీవ్ర ఆటంకం..... ఆ రోడ్డుపై ప్రయాణం కత్తి మీద సాము లాంటిదే.... ఆర్అండ్‌బి అధికారులు స్పందించాలంటూ వాహనదారుల డిమాండ్ అనే కథనం ప్రచురితమయ్యింది. ఇందుకు స్పందించిన గడివేముల ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య పోలీసు సిబ్బందిని, జేసీబీని, ఇద్దరు గ్రామస్తులను అక్కడికి పంపి రోడ్డుపై అడ్డంగా పడిన చెట్టును తొలగించారు. వాహనదారుల ఇబ్బందులను తొలగించారు. ఎస్ఐ చొరవతో రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించడంతో వాహనదారులు, ప్రజలు ఎస్ఐకు ధన్యవాదాలు తెలియజేశారు.

## తహాశీల్దార్‌గా బాధ్యతలు స్వీకించిన శ్రీనివాసులు



**నందవరం, ఆగస్టు 7, ప్రభాతవార్తః** మండల రెవిన్యూ కార్యాలయంలో తహాశీల్దార్‌గా కె శ్రీనివాసులు బాధ్యతలు బుధవారం చేపట్టారు. ఆయన విధులు విజయవాడ ఏపీ సచివాలయంలో సెక్షన్ అఫీసర్‌గా పనిచేస్తు బదిలీపై నందవరం మండలానికి వచ్చారు. కార్యాలయ సిబ్బంది, డిప్యూటి తహాశీల్దార్, ఆర్ఐ, విఆర్వోలు, సర్వేయర్లు శాలువ, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ రైతులకు వచ్చిన ప్రతి సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. ముఖ్యంగా మండల రెవిన్యూ రికార్డులను పరిశీలించి రికార్డులను తారుమారు చేసే అధికారులను క్షమించమన్నారు. వచ్చే సంవత ్సరంలోగా నందవరం మండలం ఉత్తమమైన కార్యాలయంగా తీర్చిదిద్దుతామన్నారు.

## పగిడ్యాల తహాశీల్దార్‌గా భాధ్యతలు చేపట్టిన యం.శివరాముడు



**పగిడ్యాల, ఆగస్టు 7,ప్రభాతవార్త** పగిడ్యాల తహాశీల్దార్‌గా యం.శివరాముడు బుధవారం బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్యాపిలలో తహాశీల్దార్‌గా పనిచేస్తున్న యం.శివరామముడును చితూ ్తరు జిల్లా చౌడేపల్లికి బదిలీ చేశారు. పగిడ్యాల తహాశీల్దార్‌గా పనిచేస్తున్న బి.భారతిని అనంతపురం జిల్లా గుత్తికి బదిలీ చేశారు.సార ్వత్రికి ఎన్నికల అనంతరం తహాశీల్దార్‌ల బదిలీలో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పగిడ్యాల తహాశీల్దార్‌గా యం.శివరాముడును ప్యాపిలి తహాశీల్దార్‌గా బి.భారతిని నియమించారు. దీంతో బుధవారం పగిడ్యాల తహాశీల్దార్‌గా యం.శివరాముడు బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా తహాశీల్దార్ యం. శివరాముడుకు డిప్యూటీ తహాశీల్దార్ రవికుమార్, రీసర్వే డిప్యూటీ తహాశీల్దార్ మురళి, సర్వేర్ శ్రీనివాసులు, ఆర్ఐ రాధిక, బొకేను అందజేశారు. ఈ నేపథ్యంలో విఆర్ఏల అధ్యక్షుడు రామమద్దయ్య, ఉపాధ్యక్షుడు వెంకటరమణ, మనోహర్‌నాయుడు నాగన్న,మధు ,షపి, రాముడు పూలమాలుచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సమీల, విఆర్ఓలు నాగన్న, వెంకటస్వామి,దాసు, తదితరులు పాల్గొన్నారు. తహాశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన యం.శివరాముడును కలసిన తెలుగుదేశం నాయకులు :. పగిడ్యాల తహాశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన యం.శివరాముడును తెలుగుదేశం నాయకులు పుల్యాల రాజశేఖరెడ్డి, దామోదరరెడ్డి, ఒగిలి శ్రీనివాసులు,పుల్యాల వాసురెడ్డి, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# అమ్మపాలే ఔషధం.. అన్నిటి కంటే శ్రేయస్కరం..

- పిల్లలకు తల్లిపాలే ముద్దు..బుడ్డిపాలు వద్దు..
- అంగన్‌వాడి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు..



**కోసిగి, ఆగస్టు 7, ప్రభాతవార్త** పుట్టిన బిడ్డకు అమ్మ పాలే గొప్ప ఔషధమని, ముఖ్యంగా ఇది అన్నిటి కంటే ఎంతో శ్రేయస్కారమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు విజయకుమారి, కాత్యాయినిలు తెలిపారు.. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలోఅంగన్‌వాడీ సెక్టర్ 1, 2, పరిధిలోని గర్భవతులు, బాలింత లకు తల్లిపాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.. వైద్య,ఆరోగ్యశాఖ, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల సంయుక్తంగా నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు విజయకుమారి, కాత్యాయినిలు మాట్లాడారు..ప్రతి తల్లి పురుడు పోసుకున్న వెంటనే తన బిడ్డకు అరగంటలోపు ముర్రుపాలు తాగించాలని, దీనివల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎటువంటి అంటువ్యాధులు రాకుండా తోడ్పాటు అందిస్తాయాన్నారు..బిడ్డ అన్ని దశల్లో నూ ఆరోగ్యంగా ఉండడానికి ఇదో కారణమని, బిడ్డ మానసిక ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో శక్తినిస్తాయనా ్నరు.ముఖ్యంగా పుట్టిన వెంటనే బుడ్డిపాలు కాకుండా తల్లిపాలే అందించాలని, పిల్లలకు తెలివి తేటలు మేధాశక్తి మెరుగు పడాలంటే అమ్మపాలే ఇవ్వాలని సూచించారు.. అయితే చాలా మంది అలా కాకుండా రకరకాల పాల డబ్బాలు పిల్లలకు పట్టిస్తున్నారి దీనివలన పిల్లలు బుద్ధిమందిగించవచ్చన్నారు..అంతేకాక మహిళ పిల్లలకు పాలు ఇవ్వకపోవడం వలన తల్లులకు రొమ్ము క్యాన్స ర్‌లాంటి వా ్యధులు, అలర్జీ, గ్యాస్ ట్రబుల్ తదితర వ్యాధులు సంబవించే అవకాశం ఉందని తెలిపారు.. అంగన్‌వాడీ కేంద్రాలలోప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.. అనంతరం పలువురు గర్భవతులకు సీమంతాలు చేసారు.. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌వో శ్రీనివాసులు, ఎఎన్ఎం మధుమతి, అంగన్‌వాడీ టీచర్లుహెప్సి బారాణి, వరలక్ష్మి, జ్యోతి, నాగలక్ష్మి, దేవి, లత, భీమలింగమ్మ, వెంకటమ్మ, శశిరేఖ, రాములమ్మ, మణి, పద్మ, సువర్ణ,యు.పద్మ, నాగరత్న, నాగవేణి, తదితరులు పాల్గొన్నారు..

